## 7మంది జవీలతో కలిసి నటించిన ఏకైక నటి



సినీ చరిత్రలో వెయ్యికి పైగా చిత్రాలతో గిన్నిస్ రికార్డు సృష్టించిన నటి మనోరమ. రంగస్థలంపై అన్నాదురై, కరుణానిధిలతో నటించిన ఆమె, వెండితెరపై వీ+=, చీ=, జయలలిత వంటి దిగ్గజాలతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. తర్వాతి కాలంలో ఎం.కె. స్టాలిన్, విజయ్లతోనూ కలిసి నటించి, మొత్తం ఏడుగురు ముఖ్య మంత్రులతో పనిచేసిన ఏకైక నటిగా చరిత్రకెక్కారు. తరాలు మారినా ఆమె నటన అజరామరం.....

## ఈ నెల 11 నుంచి జూన్ 12 వరకు హైకోర్టుకు వేసవి సెలవులు ప్రకటించారు.

**జూన్ 15న పూర్తిస్థాయిలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. సెలవుల్లో అత్యవసర కేసుల విచారణకు వెకేషన్ బెంచ్లు ఏర్పాటు చేస్తూ రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి ఉత్తర్వులిచ్చారు.**



మొదటి దశలో మే 14, 21, 28 తేదీల్లో విచారణలు ఉంటాయి. హైకోర్టు న్యాయమూర్తులు డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు, జస్టిస్ మెదమల్లి బాలాజీ డివిజన్ బెంచ్ గా , జస్టిస్ తుహినకుమార్ సింగిల్ బెంచ్ గా విచారణ చేపడతారు. రెండో దశలో జూన్ 4, 11 తేదీల్లో విచారణలు జరగనున్నాయి. జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ హరిహరనాథ శర్మ డివిజన్ బెంచ్ గా, జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి సింగిల్ బెంచ్ లో కేసులను విచారిస్తారు. మరోవైపు డివిజన్ బెంచ్ కేసుల విచారణ పూర్తయ్యాక న్యాయమూర్తులు సింగిల్ బెంచ్ విధులనూ నిర్వహిస్తారు.

## విద్యుత్ సబ్ స్టేషన్కు శంకుస్థాపన

(ఫొటో -విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్)



విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు : విద్యుత్ వినియోగం పెరుగుదల అభివృద్ధికి సూచికమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నా రు. ఉయ్యూరు మున్సిపల్ పరిధి ఎగినపాడు రోడ్డు టిడ్కో ఇళ్ల వద్ద రూ.3.48 కోట్ల నిధులతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి విద్యుత్శాఖ ఎస్ఈ పి రవీం ద్రబాబుతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ప్రజల జీవనంలో విద్యుత్ కీలక అవసరంగా మారిందని, విద్యుత్, ఉత్పత్తి, సరఫరా, స్తంబాల ఏర్పాటులో ప్రజలకు అధికారులు సహకరించాలన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ వల్ల ఎటువంటి ప్రభావాలు ఉండవని, ప్రజలు అపోహలు నమ్మవద్దని సూచించారు. టిడ్కో గృహసముదాయాలకు అవసరమైన విద్యుత్ సదుపాయాల కల్పన కోసం ప్రత్యేకంగా మంత్రి గొట్టిపాట రవి నిధులు మంజూరు చేయించడం సంతోషకరమన్నా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో ఉయ్యూరు టిడ్కో గృహ సముదాయాల్లో మిగిలిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేసి త్వరలో లబిదారులకు అప్పగిస్తామన్నా రు. సోలార్ విద్యుత్ ఏర్పాటుచేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చని ప్రజలు సూర్యఘర్ వైపు దృష్టిసారించాలన్నారు. ఈఈ బీవీ సుధాకర్, కనస్ట్రక్షన్ ఈఈ విజయభాస్కర్, ఏడీఈ పరసా హేమకుమార్, ఏఈ బసవశాస్త్రులు, ఉయ్యూరు మాజీ చైర్మన్లు, జంపాన పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, వల్లభనేని సత్యనారాయణ, జయదేవ్, కూనపరెడ్డి వాసు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సేవాకార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలి

(ఫొటో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 204 కేబినేట్ సమావేశము లో మాట్లాడుతున్న వాకర్స్ అసోసియేషన్ జిల్లా గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు )



**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు :** ఆరోగ్య పరిరక్షణకతో పాటు సమాజ సేవాకార్యక్రమాల్లో వాకర్స్ అసోసియేషన్లు మరింత శ్రద్ధ కనపరచాలని వాకర్స్ ఇంటర్నేషనల్ 204 జిల్లా గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు సూచించారు. కడవకొల్లులో వడ్డే బసవరాజ్యం కమ్యూనిటీ హాల్లో ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యలో జరిగిన అసోసియేషన్ జిల్లా క్యాబినేట్ సమావేశములో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాలోని అసోసియేషన్ల సేవాకార్యక్రమాలను సమీక్షించి గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటుచేయాలన్నారు. జేఈఈ మెయిన్స్, ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన ఉయ్యూరుకు చెందిన ఇద్దరు విద్యార్థినులను ఉయ్యూరు అసోసియేషన్ తరపున సత్కరించి అభినందించారు. ఉయ్యూరు అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు సాంబశివరావు, కార్యదర్శి గోకా శ్రీనివాసరావు, ట్రెజరర్ ఖలీల్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ సంగం తిరుమలరావు, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ నెల్లి రాంబాబు, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రావి కృష్ణారావు, రఘునందనరావు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో బలిజ ఆత్మీయ సమావేశం

**ప్రతిభావంతులైన విద్యార్థులకు 'బలిజ విద్యా దీవెన' పంపిణీ**

**బలిజలను బీసీలుగా గుర్తించాలి**





గూడూరు : **విజ్ఞాన్ దినపత్రిక** నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో గూడూరు బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం మరియు 'బలిజ విద్యా దీవెన' కార్యక్రమం సామాజిక చైతన్యానికి వేదికైంది. ఈ సందర్భంగా బలిజ కులస్తులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనంపై కీలక చర్చలు జరిపిన నేతలు, సామాజిక వర్గంలో ఐకమత్యం పెరగాలని, ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. బలిజ ఒక కులం కాదని ఒక మతం అని ఉద్ఘాటించారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉన్న బలిజలను బీసీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు పాఠశాల విద్యార్థులతో పాటు, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన మరో ఇద్దరు విద్యార్థులను సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వీరికి ఒక్కొక్కరికి 5,000 రూపాయలు చొప్పున ప్రోత్సాహక నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు బలిజ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సారంగం శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు మదనమేటి వెంకటరమణయ్య, జిల్లా అధ్యక్షులు పోతుల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి చక్రధర్ మరియు నేతలు పొన్నూరు రామకృష్ణయ్య, నాగిశెట్టి మురళి, వాటంబేడు శివకుమార్, హరికుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## తల్లులకు మాతృదినోత్సవ కానుక - రక్తదానం

**ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాల సందర్భంగా 107 మంది రక్తదానం**











**విజ్ఞాన్ దినపత్రిక**అపరిచితుల ప్రాణాలను, ముఖ్యంగా ప్రసవించే తల్లుల ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేస్తున్నవారు ధన్యులని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాలలో భాగంగా, అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం టీం సేవియర్స్ మరియు ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. జగన్స్ క్రంచ్ ఫిట్నెస్ సెంటర్ మరియు రెడ్ క్రాస్ రక్తకేంద్రంలలో జరిగిన ఈ శిబిరాలను డాక్టర్ రవికుమార్ ప్రారంభించారు. ప్రసవించే సమయంలో తల్లులు అధికంగా రక్తం కోల్పోతారని, వారికి సకాలంలో రక్తం ఎక్కించకపోతే తల్లిబిడ్డల ప్రాణాలకు ప్రమాదమని, మీ రక్తదానంతో వారి ప్రాణాలు కాపాడబడతాయని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఇది రక్తదాతలు వారి వారి తల్లులకు ఇచ్చే బహుమతి అని ఆయన వర్ణించారు. ఈ శిబిరాలలో 75మంది టీం సేవియర్స్, 32 మంది బాడీబిల్డర్లు రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ చెన్ను ప్రసాద్ సర్టిఫికెట్లను బహుహరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కె సుబ్బారావు, బుర్ల శ్రీధర్ రెడ్డి, గాదంశెట్టి మధుసూదనరావు, ఆంధ్రప్రదేశ్ బాడీబిల్డర్స్ అసోసియేషన్ కోశాధికారి జగన్, టీం సేవియర్స్ అధ్యక్షులు యన్ ప్రణీత్, రెడ్ క్రాస్ రక్తకేంద్రం వైద్యాధికారి డాక్టర్ టీ కృష్ణారావు, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, ఓరుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యాశాఖ ఎడ్యుకేషన్ విద్యా వారోత్సవాలు



**విజ్ఞాన్ దినపత్రిక కొడంగల్ రిపోర్టర్ :-** తెలంగాణ ప్రభుత్వం "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" లో భాగంగా విద్యా వారోత్సవాలు.ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో కార్యక్రమాలునిర్వహించాలని ఆదేశించింది అందులో భాగంగా ఈరోజు తేదీ.10-05-2026 ఆదివారం రోజు ఉదయం 10.00 గంటలకు విద్యా వనరుల కేంద్రం బోంరాస్ పేట్ మండల కేంద్రం లో మండల విద్యాధికారి గౌరవ శ్రీ.ఎన్. హరిలాల్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బోంరాస్ పేట్ గ్రామ సర్పంచ్ వీరేశం గారు ,అధికార పార్టీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసింహులు గౌడ్ చిన్న బుగ్గమ్మ~ూూరాజ చైర్మన్ ఉన్నత పాఠశాల బోంరాస్ పేట్, మరియు ఉపాధ్యాయ బృందం. కే .ప్రశాంత్ కుమార్, బాకారం మల్లయ్య, గుంజ వెంకటయ్య, పిడి. గోపాల్, పి.డి సంతోష్ , ప్రధానోపాధ్యాయులు రతన్ రాజ్ ,లక్ష్మి, పరమేశ్వరి, వేణుగోపాల్. ×జుణ,శ్రీకాంత్ ూజు పాల్గొన్నారు ఈ సమావేశంలో మండల విద్యాధికారి ఎన్. హరిలాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్ వీక్ లో భాగంగా అందులో గల ముఖ్య విశేషాలు సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిని అందరూ సమిష్టిగా, సమన్వయంతో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాశాఖ అధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల ప్రతినిధులు, చైర్మన్లు ,ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దుత్తలూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం....







**విజ్ఞాన్ పత్రిక దుత్తలూరు ప్రతినిధి :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న ఆదేశాల మేరకు మరియు మాజీ శాసనసభ్యులు కంభం విజయరామరెడ్డి సూచనల మేరకు ,దుత్తలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండేల గురవారెడ్డి అధ్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ, మనకు ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ రాబోయే 17 గ్రామ పంచాయతీల లోకల్ బాడీ ఎన్నికలు, ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి ఘన విజయం సాధించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మరియు ఓటర్ జాబితా లిస్ట్ నీ ప్రతి ఒక్క పంచాయతీకి ఇవ్వడం జరిగింది. అవి ఒక్కసారి గ్రామ కమిటీ అధ్యక్షులు తీసుకొని వార్డుల వారీగా ఓటరు జాబితా చెక్ చేసుకోవాల్సిందిగా తెలియపరిచారు. మొట్టమొదటిసారిగా మన నెల్లూరు జిల్లాలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమాన్ని దుత్తలూరు మండలం నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో 17 గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి పనులు మరియు ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, విద్యుత్ సమస్యలు, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, డ్రైనేజీలు, తారు రోడ్లు తదితర అంశాలపై గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. చర్చించిన సమస్యలు మరియు అభివృద్ధి అంశాలను గౌరవ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మండల కన్వీనర్ ఉండేలగురవారెడ్డి, పూర్తిగా వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది, మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ , 17 గ్రామ పంచాయతీల కమిటీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జులు, ప్రధాన కార్యదర్శి, నీటి సంఘాల అధ్యక్షులు, బూత్ ఇంచార్జులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇట్లు
ఉండేల గురువారెడ్డి
టీడీపీ మండల కన్వీనర్ మరియు
మండల కమిటీ సభ్యులు దుత్తలూరు

## రంగనాథ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం......

**పాల్గొన్న మంత్రులు నారాయణ, ఆనంద్ బాబు నారాయణ రెడ్డిలు.......**





**నెల్లూరు సిటీ.. మే, 10/( విజ్ఞాన్ ప్రతినిధి)....** తల్పగిరి రంగనాథ స్వామి పాలకమండలి ఆదివారం రంగనాథ స్వామి దేవస్థానం వద్ద అట్టహాసంగా జరిగింది ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ హాజరయ్యారు, లెక్కల వెంకట్ రెడ్డి చైర్మన్ గా నియమితులయ్యారు మిగతా వారు కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు.. ఈ కమిటీలు తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బిజెపి, పార్టీలకు చెందిన ఇద్దరు వ్యక్తులు ధర్మకర్తలుగా నియమితులేయరు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేనకు చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.......

## నందం వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..!



**బుచ్చిరెడ్డిపాలెం విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 10న :** బుచ్చిరెడ్డిపాళెంలోని ఎస్.ఎస్ కళ్యాణ మండపము- నందం శ్రీనివాసులు - శారద దంపతుల కుమార్తె సాహితి ప్రియ - వరుడు విష్ణు వల్లభ్ వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమమునకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో, సుఖశాంతులతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బండారు శ్రావణి,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్..!

**69 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బండారు శ్రావణి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా చెక్కుల అందజేత..!**

**కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఉదయగిరి నియోజకవర్గంలో 859 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 15 లక్షల రూపాయల అందజేత..!**

**చెక్కుల పంపిణీ అనంతరం వైద్య సహాయం పొందిన రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల..!**

**పేదల పాలిట కల్పతరువు.. సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

**పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం..!**




**వింజమూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 10న :** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 69 మంది లబ్ధిదారులకు రూ. 49,14,194/- ఆర్థిక సహాయం చెక్కు రూపంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బండారు శ్రావణి మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారి చేతుల మీద గానే వెలుగు డిపార్ట్మెంట్ కు చెందిన వివోఏలకు 15 వేల రూపాయల స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు.. చెక్కుల పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని.. వారి యోగ క్షేమాలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ఎమ్మెల్యేకు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు..

## తిమ్మారెడ్డి వారి వివాహ గంధపు నలుగు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..!





**కొండాపురం విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 10 న :** కొండాపురం మండలం, గొట్టిగుండాల గ్రామంలో తిమ్మారెడ్డి పద్మారెడ్డి - లక్ష్మి దంపతుల కుమార్తె హారీష వివాహ గంధపు నలుగు కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజల సమక్షంలో ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించబడింది ఈ శుభకార్యానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై వధువు హారీషకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం నూతన వధూవరుల జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్య సమృద్ధులతో నిండిపోవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలులి

### జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**విజ్ఞాన్ దినపత్రిక : నెల్లూరు, మే 10** : పేద ప్రజలకు అందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు వెంకటాచలం సీతారాం టోల్‌ప్లాజా వద్ద సివిల్ సప్లైస్ శాఖ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ్రా 39 ు 3519 నంబరు గల లారీలో సుమారు 33 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ బియ్యం గుంటూరు జిల్లా నుంచి తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న లారీతో పాటు పీడీఎస్ బియ్యాన్ని సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో భద్రపరిచి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పీడీఎస్ సరుకుల అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సి. లక్ష్మీనారాయణ రెడ్డి, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్, నెల్లూరు, సైమన్ బాబు, జూబు వెంకటాచలం, వెంకటేశ్వర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, నెల్లూరు, సురేష్, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఈనెల 15న ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే : కలెక్టర్ హిమాన్షు శుక్ల

**విజ్ఞాన్ దినపత్రిక నెల్లూరు, మే 10:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15న ఉద్యోగుల గ్రీవెన్స్ డే, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా మూడో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 15న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలు తమ సమస్యలు, వినతులను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావడానికి ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తుగా ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

DIPRO, I&PR, NELLORE

### మెప్మా మహిళలకు కోటి ఇరవై లక్షలు సొంతనిధులు ఇచ్చిన మంత్రి.నారాయణ.



**విజ్ఞాన్ దినపత్రిక :** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మెప్మా మహిళలకు అండగా నిలిచారు.ఇచ్చిన మాట ప్రకారం స్మార్ట్ స్ట్రీట్ లో వ్యాపారం చేస్తున్న 120 మంది మెప్మా మహిళలకు రెండు విడతల్లో కోటి ఇరవై లక్షలు అందచేశారు. మహిళలని ఆర్థిక స్వావలంబన వైపు నడిపించాలన్న మహా సంకల్పంతో నెల్లూరు మైపాడు గేట్ సెంటర్ లో స్మార్ట్ స్ట్రీట్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్ గా స్మార్ట్ స్ట్రీట్ ను ప్రారంభించారు.ప్రభుత్వ సబ్సిడితో పాటు స్మార్ట్ స్ట్రీట్ లో ఏర్పాటు చేసిన కంటైనర్ షాప్ లు నడుపుతున్న 120 మంది మెప్మా మహిళలకు తనవంతుగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల సొంతనిధులు ఇస్తానని మాట ఇచ్చారు.తొలి విడతలో 50 వేల చొప్పున అందచేశారు.మలివిడతలో మరో 50 వేల రూపాయల చెక్కులను 76 మందికి స్మార్ట్ స్ట్రీట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వ్యాపారాలు చేసుకొని ఆదాయాలు ఆర్జించాలని సూచించారు.స్మార్ట్ స్ట్రీట్ లోని వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాము.ఎండాకాలం,వానాకాలం ఇబ్బంది లేకుండా షెల్టర్స్ కూడా ఏర్పాటు చేస్తాము.పిల్లలకోసం ప్లే ఎక్విప్ మెంట్,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాము.ఆర్వో ప్లాంట్ కూడా సిద్ధం చేస్తున్నాము.ప్రతిపక్షాల అనవసర విమర్శలను నేను పట్టించుకోను.స్మార్ట్ స్ట్రీట్ ని సక్సెస్ చేయటమే నా లక్ష్యం.సీఎస్ఆర్ ఫండ్స్ తో పాటు నారాయణ విద్యాసమస్థల ఆదాయంలో కూడా ప్రజాసేవకు ఖర్చుపెడుతున్నాను.నారాయణ నేత్రజ్యోతి,దంత సురక్ష ద్వారా ఉచిత వైద్యకాంపులు నిర్వహిస్తున్నాము.కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ హై స్కూల్స్ ని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేస్తున్నాము.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుంది. ఈ కారక్రమంలో కమీషనర్ నందన్,మెప్మా పిడి కిరణ్ కుమార్,మేయర్ సుజాతా అశోక్,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు,టిడిపి నేతలు ధర్మవరం సుబ్బారావు,కిన్నెర ప్రసాద్,,గంగాధర్,పెంచల్ చౌదరి,విజేతా రెడ్డి పొత్తూరి శైలజ,విజయలక్ష్మి,కపిర రేవతితదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణ ఉదారత.

**బలిజ భవనానికి మరో 25 లక్షల విరాళం**

**బలిజ భవన్ సేవలు అభినందనీయం.**

**అండగా ఉంటామన్న మంత్రి నారాయణ**







**విజ్ఞాన్ దినపత్రిక :** బాలాజీనగర్‌లోని బలిజ భవన్‌ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాపు సామాజికవర్గ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బలిజ భవన్ నిర్మాణానికి ఇప్పటికే తన సొంత నిధులు 30 లక్షలు వెచ్చించిన మంత్రి, తాజాగా భవన్ నిర్వహణ కోసం ట్రస్ట్ సభ్యులు కోరిన మరో 25 లక్షల రూపాయలను నారాయణ గ్రూప్స్ ద్వారా అందజేస్తానని హామీ ఇచ్చారు. భవన ట్రస్ట్ పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ , ప్రతి నెలా ఐదు కుటుంబాలకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని మంత్రి అభినందించారు. సేవా దృక్పథంతో ముందుకు సాగేవారికి తమ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.పెంచలకోనలో ఉన్న కాపు సత్రం సమస్యను కూడా పరిష్కరించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బలిజభవన్ ట్రస్ట్ సభ్యులు డివీఎస్ గిరి,పసుపులేటి రామ్మూర్తి,కొట్టే రామ్మూర్తి,కంటే సాయి,ఐతా మోహన్ రావు హంసా సురేష్,గుణుకుల మల్లయ్య,కాపు నాయకులు పాల్గొన్నారు.అనతరం ఆయన సంతపేట ఉప్పరపాలెం లో జేమ్స్ ఆఫ్ జీసెస్ చర్చి వారి నూతన మందిరాన్ని ప్రారంభించారు.చర్చి అభివృద్ధికి రెండులక్షల రూపాయల సొంతనిధులను ఇస్తానని ప్రకటించారు.

# ప్రజల రుణం తీర్చుకుంటా-మంత్రి నారాయణ

నెల్లూరు సుందరీకరణే లక్ష్యం

పార్కులు, ఛార్జింగ్ స్టేషన్లకు మంత్రి నారాయణ శ్రీకారం

మహానాడుపై వైసీపీ నేతల విమర్శలు హాస్యాస్పదం.

మహానాడు నిర్వహణ మా పార్టీ అంతర్గత విషయం

బాలుడి కోరిక మేరకు అద్భుతమైన పార్కు నిర్మాణం

నెల్లూరులో త్వరలో 200 ఈ-ఆటోలు..







నెల్లూరు సిటీని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.వేంకటేశ్వర పురంలో 40 లక్షలతో ఈ-ఆటో ఛార్జింగ్ స్టేషన్ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన మంత్రి నగరానికి వచ్చిన 200 ఈ-ఆటోలను ఈ నెలాఖరుకల్లా ప్రారంభిస్తామని తెలిపారు.1.40 కోట్లతో రేబాల వారి వీధిలో నిర్మిస్తున్న పార్కును , ఏసీ ఫంక్షన్ హాల్, అత్యాధునిక జిమ్ పనులను పర్యవేక్షించారు. ఎన్నికల సమయంలో ఒక బాలుడికి ఇచ్చిన మాట మేరకు ఈ పార్కును అద్భుతంగా తీర్చిదిద్దుతున్నానని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి తెలిపారు. మహానాడుపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను మంత్రి తప్పు పట్టారు.మహానాడు నిర్వహణ పూర్తిగా తమ పార్టీ అంతర్గత విషయమని, నెల్లూరులో ఇప్పటివరకు నిర్వహించని కారణంగానే తమ అభ్యర్థన మేరకు ఈ ఏడాది ఇక్కడ నిర్వహిస్తున్నారని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ నేత్రజ్యోతి ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు , మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ షఫియ,టిడిపి ముఖ్య నేతలు ముజీర్,జహీర్,షాహీద్,జమీర్,తిరుమల నాయుడు,బీసీ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# మోదీకి వెంకటగిరి జామ్దానీ శ్రీవారి చిత్రం...

# బలపడుతున్న నమో-నారా బంధం!

**హైదరాబాద్ పర్యటనలో ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు ఆతిథ్యం**

**వెంకటగిరి జామ్దానీ నేతతో నేసిన శ్రీవారి చిత్రాన్ని బహూకరించిన సీఎం కుటుంబం**

**మంత్రి నారా లోకేష్‌ను ఆప్యాయంగా పలకరించిన ప్రధాని**

**గంటకు పైగా చంద్రబాబు కుటుంబ సభ్యులతో గడిపిన నరేంద్ర మోదీ**



రాజకీయ బంధంతో పాటు బలపడుతున్న కుటుంబ అనుబంధం

హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం అరుదైన, ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి తమ కుటుంబం తరపున ఒక విశిష్టమైన బహుమతిని అందించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కళావైభవానికి ప్రతీకగా నిలిచే వెంకటగిరి జామ్దానీ నేతతో ప్రత్యేకంగా రూపొందించిన శ్రీవారి చిత్రపటాన్ని కానుకగా సమర్పించారు. తిరుమల శ్రీవారిని కీర్తించే శ్లోకంతో పాటు నేసిన ఈ చిత్రపటం రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంపదకు అద్దం పట్టేలా ఉంది. తమ ఇంటికి వచ్చిన విశిష్ట అతిథికి ఏపీ సంప్రదాయాన్ని ప్రతిబింబించే కానుకను అందించి చంద్రబాబు కుటుంబం తమ గౌరవాన్ని చాటుకుంది. తన అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోదీ, తన బిజీ షెడ్యూల్‌లోనూ చంద్రబాబు కుటుంబానికి ప్రత్యేకంగా గంటకు పైగా సమయం కేటాయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా వారికి ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ వంటకాలతో తేనీటి విందు ఇచ్చారు. ఈ భేటీలో ప్రధాని మోదీ, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఆప్యాయంగా పలకరించారు. వారి మధ్య ఉన్న సాన్నిహిత్యం మరోసారి స్పష్టంగా కనిపించింది. ఇది కేవలం టీడీపీ-బీజేపీ రాజకీయ బంధం మాత్రమే కాదని, ప్రధాని మోదీకి, నారా కుటుంబానికి మధ్య బలమైన వ్యక్తిగత అనుబంధం ఉందని ఈ సంఘటన నిరూపిస్తోందని టీడీపీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోదీ, నారా లోకేష్ మధ్య మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో అనేక సందర్భాల్లో లోకేష్ పనితీరును, నాయకత్వ లక్షణాలను ప్రధాని బహిరంగంగానే ప్రశంసించారు. ఎన్నికల సమయంలో కూటమి సభల నిర్వహణ బాధ్యతలను లోకేష్ సమర్థంగా నిర్వర్తించడాన్ని మోదీ గుర్తించి అభినందించారు. అంతకుముందు కూడా విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను విజయవంతం చేసినందుకు లోకేష్‌ను కొనియాడారు. "గతసారి చూసినప్పటి కంటే బరువు తగ్గావు లోకేష్" అంటూ ఒక సభలో ప్రధాని వ్యాఖ్యానించడం వారి మధ్య ఉన్న చనువుకు నిదర్శనం. ఈ అనుబంధంతోనే గతంలో నారా లోకేష్‌ను కుటుంబసమేతంగా ఢిల్లీలోని తన నివాసానికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో దాదాపు రెండు గంటల పాటు గడిపారు. ఆ భేటీలో దేవాన్ష్‌ను ఒడిలో కూర్చోబెట్టుకుని ప్రధాని ఆప్యాయంగా మాట్లాడారు. లోకేష్ తన పాదయాత్ర విశేషాలతో రూపొందించిన 'యువగళం' కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. తాను గురువుగా భావించే మోదీ మార్గదర్శకత్వంలోనే ముందుకు సాగుతానని లోకేష్ పలు సందర్భాల్లో చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో 'డబుల్ ఇంజన్ సర్కార్' వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఈ బంధం కీలకంగా మారుతోంది.o

## రాజసానికి, పౌరుషానికి మారుపేరు ఒంగోలు గిత్తలు

ఎడ్ల పోటీల ద్వారా ఒంగోలు జాతి పశు సంపదను, రైతులను ప్రోత్సహించడం అభినందనీయం

మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**ప్రకాశం విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మే 10 :** రాజసానికి, పౌరుషానికి మారుపేరుగా నిలిచి భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన ఒంగోలు జాతి గిత్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం మద్దిపాడు మండలం దొడ్డవరం (తెల్లపాడు)లో జరిగిన జాతీయస్థాయి ఒంగోలు జాతి బల ప్రదర్శన ఎడ్ల పోటీలకు మంత్రి స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..... మన ప్రాంతంలో పుట్టిన ఒంగోలు జాతి గిత్తలు మనదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మేలు జాతిగా గుర్తింపు పొంది మన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిందన్నారు. ఒంగోలు జాతి జాతీయస్థాయి ఎడ్ల పోటీలు ఇక్కడ నిర్వహించడం అభినందనీయమన్నారు. బల ప్రదర్శనలను నిర్వహించడం ద్వారా ఒంగోలు జాతి పశువులను పశుపోషకులు ఉత్సాహంగా పశుసంపదను పెంచుతారన్నారు. పశువులు ప్రతి రైతు జీవితంలో ఒక భాగం అన్నారు. ఇది కేవలం బల ప్రదర్శన కాదని ఒంగోలు జాతి పశు సంపదకు, రైతులకు ప్రోత్సాహకమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు సంతనూతలపాడు, కనిగిరి ఎమ్మెల్యేలు బి.ఎన్ విజయ్ కుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దామచర్ల సత్య



విజ్ఞాన్ దినపత్రిక ప్రకాశం జిల్లా రిపోర్టర్ ఈరోజు గుంటూరు లోని జ.ఖ కన్వెన్షన్ హాల్ నందు వేమూరి కిరణ్ - పుష్పలత ల వివాహ రిసెప్షన్ వేడుకలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ ఒ జోనల్ కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య.

## ప్రాణం ఖరీదు



ప్రాణం పోతే తిరిగి రాదనే నిజం మనకు తెలిసినా అదే మనిషి చనిపోగానే తిరిగి రమ్మని బతికి రమ్మని శవం మీద పడి బోరున గుండెలు బాదుకొని ఏడుస్తారు మనుషులంతా ఇంతేనా? మరి అప్పుడు అంత ప్రేమ మనిషి బ్రతికి ఉండగానే అసలు ఎందుకు చూపించరు? ఈ ప్రపంచంలో అతి ఖరీదైన వస్తువు నమ్మకమేనని తెలుసుకో! అది సంపాదించుకోవడానికి రోజులు కాదు వారాలు కాదు నెలలు కూడా కాదు సంవత్సరాలు పడుతుంది అదే మనిషి నమ్మకం అనేది పోగొట్టుకోవడానికి వ రాత్రం ఒక్క నిముషం చాలులే! రచన : కె.మురళీమోహన్ రాజు నెల్లూరు. చరవాణి : 9866179385

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,